క్లుప్తంగా

మిత్రురాలి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కథలాపూర్: పెగ్గెర్ల గ్రామానికి చెందిన పాల్తెపు మానస ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. తరగతి మిత్రులు కలిసి రూ.50,500 ఆర్థిక సాయం గురువారం అందించారు. కోరుట్ల మండలం అయిలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో 2003–04లో మానస పదోతరగతి పూర్తి చేశారు. అప్పటి తరగతి మిత్రులు డబ్బులు జమ చేసి పెగ్గెర్లలో మృతురాలి కూతురు హస్విత, కుమారుడు సాహిత్‌కుమార్‌కు అందించారు.

మెట్‌పల్లిరూరల్: వెల్లులకు చెందిన బబ్బిలి సంజయ్ అనారోగ్యంతో బాధపడుతుండగా.. గ్రామానికి చెందిన పలువురు యువకులు చేయూతనిచ్చారు. రూ.10వేల నగదును పోగు చేసి వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం అందజేశారు. ఇలియాస్, రవి, సంజీవ్, ప్రమోద్, రాజేందర్, అనిల్, ముబీన్, సోహెల్, ఇర్ఫాన్ తదితరులున్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ

కథలాపూర్: తాండ్ర్యాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్థానికుడైన కోరుట్ల పట్టణంలోని కేశవ ఆసుపత్రికి చెందిన పిల్లల వైద్యుడు దిలీప్‌రావు ఆర్వో వాటర్ ప్లాంట్, తరగతి గది ఆధునికీకరణకు రూ.20వేలు గురువారం అందించారు.

పాఠశాలకు టీవీ..

రాయికల్: కైరిగూడెం ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుర్ర సుధాకర్ 32 ఇంచుల ఎల్‌ఈడీ టీవీని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సిలివేరి రమేశ్, గ్రామ నాయకులు చంద్రకళ, మల్లేశ్ పాల్గొన్నారు.

దుస్తులు అందజేత

మల్లాపూర్: ముత్యంపేట గ్రామంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. పేదలకు ట్రస్ట్ ద్వారా దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీ అని అన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలు



సీఎం, ఉప ముఖ్యమంత్రి, విప్, ఎమ్మెల్సీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సారంగాపూర్: ప్రభుత్వం రూ.2లక్షల వరకు రైతులకు పంట రుణాలు మాఫీ చేయగా.. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కోండ్ర రాంచంద్రారెడ్డి, బాస మల్లయ్య, కొక్కు గంగారాం, అసాది రాజన్న, బేర మహేశ్, కర్నె నర్సింహారెడ్డి, అసాది హరీశ్, దారు తిరుపతి, బొక్కి రాజం తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు సన్మానం

రాయికల్: వస్తాపూర్ గ్రామంలోని కన్నవేని రిషిత్‌రెడ్డి, కొంగరి దీక్షిత ఇటీవల ఎంబీబీఎస్‌లో సీటు సాధించగా.. గురువారం గ్రామ నాయకులు వీరిని ఘనంగా సన్మానించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పడాల తిరుపతి, మాజీ సర్పంచ్ నల్ల బుచ్చిరెడ్డి, నాయకులు దుంపేట నారాయణ, రాజేందర్, గంగారాం, కొంగరి తిరుపతి, బొమ్మెన తిరుపతి, హెచ్‌ఎం సంధ్య పాల్గొన్నారు.

వైద్యాధికారికి..

పెగడపల్లి: పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరేశ్‌ను సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు సందర్భంగా వృత్తిపరంగా వైద్య సేవలను గుర్తించి ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విప్ లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

లఘుచిత్రం ప్రారంభం

సారంగాపూర్: పెంబట్ల గ్రామంలో రూ.10కోట్లతో చేపట్టిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ విశిష్టతను తెలిపేందుకు ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి యాసాల మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లఘుచిత్రాన్ని గురువారం ప్రారంభించారు.

అభివృద్ధి పనులు పరిశీలన

కోరుట్ల రూరల్: పట్టణంలోని అతి పురాతన శ్రీవేంకటేశ్వర ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కోరుట్ల సెగ్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు గురువారం పరిశీలించారు. రూ.8లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో ప్రత్యేక అభివృద్ధి పనులు చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, ఇంజినీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తిరంగా.. మురవంగ..

జిల్లాలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ, పలు పార్టీలు, పంచాయతీలు, మున్సిపల్, వాణిజ్య సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. స్వాతంత్య్ర సంగ్రామంలో అసువులు బాసిన సమర యోధులను స్మరించుకున్నారు. వీధుల్లో జాతీయ జెండాలతో ర్యాలీలు తీశారు. పలు పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జగిత్యాలజోన్: జిల్లా కోర్టులో జెండా ఎగరేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ



జగిత్యాలటౌన్: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



జగిత్యాలటౌన్: తహసీల్ చౌరస్తాలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జెండా వందనం



ధర్మపురిలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి శ్యాంప్రసాద్



సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో..



జగిత్యాలజోన్: జిల్లా జైలులో..



రాయికల్: విద్యార్థుల ప్రదర్శన



జగిత్యాలటౌన్: బల్దియా ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి



జగిత్యాలటౌన్: జెండా ఎగరేస్తున్న భోగ శ్రావణి



మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్



కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్, అధికారులు



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ



ఇబ్రహీంపట్నంలో తహసీల్ కార్యాలయం వద్ద..



మల్యాల: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



వెల్గటూర్: తెలంగాణ సంస్కృతిపై చిన్నారుల నృత్య ప్రదర్శన



పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



కొండగట్టులో స్వాతంత్ర్య వేడుకల్లో అధికారులు, సిబ్బంది



కొండగట్టు(చొప్పదండి): నాచుపెల్లి జేఎన్‌టీయూలో..



జగిత్యాలరూరల్: అర్బన్ రూరల్ కార్యాలయంలో..



జగిత్యాలజోన్: వ్యవసాయ పరిశోధన స్థానంలో జెండా వందనం చేస్తున్న డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు

బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాలి

మల్లాపూర్: పాఠశాల, కళాశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని వేంపేట, మొగిలిపేట కెనరా బ్యాంక్ మేనేజర్ రాజు అన్నారు. కెనరా విద్యాజ్యోతి పథకం పురస్కరించుకొని గురువారం చిట్టాపూర్, కొత్తదాం రాజుపల్లి జెడ్పీ హైస్కూళ్లలో విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కెనరా బ్యాంక్ క్యాషియర్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తాం

మల్లాపూర్: బీజేపీ కుటుంబ సభ్యులైన ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ అన్నారు. గురువారం గుండంపల్లి గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి సూర అజయ్ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. పార్టీపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

లోకల్ వాయిస్

నిరాశే మిగిలింది



ధర్మపురి: ఇటీవల జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం అనుకున్న ఫలితాలు సాధించలేకపోయింది. దేశంలో ప్రాథమిక దశ నుంచి క్రీడలపై ప్రోత్సాహం ఎంతో అవసరం. ప్రతి నియోజకవర్గంలో ఒక క్రీడా పాఠశాలను ఏర్పాటు చేసి ప్రాథమిక దశ నుంచే పిల్లలను ప్రోత్సహిస్తే మనం కూడా అమెరికా, చైనా, ఆస్ట్రేలియా లాంటి దేశాలతో పోటీపడతాం.

– గణేశ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ధర్మపురి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



కథలాపూర్: చెక్కు అందిస్తున్న నాయకులు

కథలాపూర్: భూషణరావుపేట, దూలూర్ గ్రామాలకు చెందిన ముగ్గురికి సీఎమ్మార్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల నాయకులు గురువారం అందజేశారు. భూషణరావుపేట గ్రామానికి చెందిన బత్తిని భూమయ్యకు రూ.32వేలు, మజీద్‌కు రూ.51వేలు, దూలూర్ గ్రామానికి చెందిన బాస రమేశ్‌కు రూ.7వేలు చెక్కులను అందించారు. వాకిటి రాజారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, చిలివేరి రమేశ్, కూన అశోక్, తిరుపతిరెడ్డి, తలారి మోహన్, నవీన్ పాల్గొన్నారు.

మేడిపల్లి: విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమరం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పంచాతి లక్ష్మి, మల్యాల భాగ్య, మర్రిపెల్లి రమ్యకు సీఎం సహాయ నిధి చెక్కులను టీపీసీసీ ఎన్నారై గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందించారు. ఏనుగంటి హరీశ్, గంట గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం కోసం శ్రమించాలి



ఎస్సెస్సీ టాపర్లకు నగదు పురస్కారాలు ప్రదానం చేస్తున్న యూత్ సభ్యులు

మల్లాపూర్: విద్యార్థులు లక్ష్య సాధన కోసం తీవ్రంగా శ్రమించాలని రేగుంట యూత్ సభ్యులు అన్నారు. గురువారం స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని రేగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2023–24 ఎస్సెస్సీ టాపర్లుగా నిలిచిన విద్యార్థులు సుదగోని అక్షయ(ప్రథమ–రూ.5,555), బోగోజి లహరి(ద్వితీయ–రూ.3,333), చించులోడు అనుష్క(తృతీయ–రూ.2,222)కు నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. ఇటీవల బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వీడీసీ చైర్మన్ మోతె రమేశ్, రేగుంట యూత్ సభ్యులు ఎండీ నజీర్, బండారి వెంకటేశ్, ఎనుగందుల సురేశ్, కొత్తపల్లి అశోక్, వేములవాడ దేవరాజం, పొన్నం సంతోష్, కలసాని లక్ష్మణ్, బొల్లారపు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	04	448
పార్వతీపురం స్పెషల్	06	672
పార్వతీపురం సాధారణ	07	336

– వేములవాడ

నల్ల బ్యాడ్జీలతో నిరసన

కొండగట్టు(చొప్పదండి): కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పంద్రాగస్టు రోజున మాల సంఘం ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు జెండా వందన అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు కాయిత రాజు మాట్లాడారు. మహేందర్, శ్యామ్, శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన కళాశాల బృందం

ధర్మపురి: పీజీ ఎంట్రన్స్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని గురువారం కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ధర్మపురికి చెందిన శ్యాంరావ్ సౌమ్య ఇటీవల శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. ఉస్మానియా భౌతిక శాస్త్రం విభాగంలో మాస్టర్ డిగ్రీ చేయాలనే ఆలోచనతో పీజీ ఎంట్రన్ పరీక్ష రాయగా.. 50 మార్కులతో 28వ ర్యాంకు సాధించింది.



సారంగాపూర్: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పండ్ల మొక్కలు సాగు చేసిన రైతులకు డబ్బులు అందడం లేదు. మామిడి, జామ, కొబ్బరి, గంగనేరేడు(ఆపిల్‌బేర్), మామిడి మొక్కలను 50 ఎకరాల విస్తీర్ణంలో సాగుకు మంజూరు ఇచ్చారు. మొక్కలు నాటి ఆరు నెలలు కావస్తున్నా.. ఇప్పటికీ పూర్తిస్థాయిలో కూలి డబ్బులు, మొక్కలు కొనుగోలు చేసినవి రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉపాధిహామీ ఏపీవో శ్రీలత వివరణ ఇస్తూ.. త్వరలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని, కూలీల డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి ఫోన్ నంబర్: 9281481624

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639

స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

సారంగాపూర్: మండల కేంద్రంలో విద్యార్థులు, యువకులకు గురువారం సారంగాపూర్ గ్రామానికి చెందిన చుక్క అంజి స్పోర్ట్స్ కిట్స్, డ్రెస్‌లను పంపిణీ చేశారు. తన తండ్రి దుబ్బరాజం పేరుతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎంలు కిషోర్, గోవర్ధన్ ప్రసాద్ పాల్గొన్నారు.